Postal Regd.No. VSP-142/2009-2011

★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in


Head Office : Flat No. 208,Ramya Residency,
Ambedkar Nagar, Arilova,
Visakhapatnam - 530 040, Andhra Pradesh.

RNI APTEL /2006/17980
(REGISTRAR OF NEWS PAPERS FOR INDIA)
www.christavanaadu.com

Published from VISAKHAPATNAM | సంపుటి : 6 | సంచిక : 17 | ఎడిటర్ : వై.కనకరాజు | 2011 ఏప్రిల్ 16-30 | పేజీలు : 8 | ₹ 5/-

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

★ ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు




★ ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడైయున్నాడు మరణ పర్యంతము ఆయన మనలను నడిపించును.

★ ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను

(గత సంచిక తరువాయి..)

తండ్రియైన దేవున్ని మన ప్రభువైన యేసు ఆరాధించని, ప్రకటించని సమయాన్ని సువార్తల్లో మనం చూడగలమా? చూడలేము! ఆయనకు దేవుడిచ్చిన సమయం అతి తక్కువ సంవత్సరాలు, కానీ మనలో అనేకులకు దేవుడిచ్చిన సమయంలో ఇప్పటికే ఎన్ని సంవత్సరాలు గడిచుంటాయి? ఆలోచించాలి! వారు ఇంకెప్పుడు ప్రకటిస్తారు! ప్రకటించాలంటే ముందుగా ఆయనను ఎరగాలి. అలా ఎరగాలంటే బైబిలు చదివి గ్రహించాలి. తామెరుగని వానిని ఎవరూ ప్రకటించలేరు. అలాగే తామెరుగని వారిని అవసరాలు తీర్చమంటూ అడుగుతున్న ప్రతివారు ముష్టివారు కాదంటారా? ఎందుకంటే మన ఇంటిముందు నిలబడి 'అడుక్కొనే' వారికి మనమెవరమో తెలియాల్సిన అవసరం లేదు. అదే 'అడిగి తీసుకోవాలంటే' మనమెవరమో తెలియలి. 'అడుక్కోవడానికి' 'అడిగితీసుకోవడానికి' గల వ్యత్యాసాన్ని గుర్తించండి. ఇందులో మీరేకోవకు చెందుతారో పరీక్షించుకోవాలి. మనమెరిగిన వారియొద్దే మనమేదైనా అడిగి తీసుకోగలం. అలాగే వారూ మన యొద్ద తమకు కావల్సిన వాటిని అడిగి తీసుకోగలరు. ఇలా ఒకరి సమృద్ధి మరియొకరికి ఉపయోగపడుతుంది. అలా ఉపయోగపడుట లేఖన నెరవేర్పని కొరింథీయులకు వ్రాసిన రెండవ పత్రికలో చూడగలం.

దేవుని అడిగే అర్హత కలిగి అడిగేవారికి ఏకొదువా ఉండదు. లోకంలో ధనమున్నా, లేకున్నా సమాధానముతో జీవిస్తారు. అందుకు కారకుడు సమాధానానికి అధిపతియైన యేసుక్రీస్తేనని గ్రహించాలి. దేవుడెవరో, ఆయన సంకల్పమేంటో, అదెలా నెరవేర్చుకున్నారో, అందుకు ఆయనేం చేసారో.. తద్వారా సమస్త జనులకు కలిగిన మేలు ఏంటో ఎరుగని వారు దేవుని గూర్చి ఎలా ప్రకటించగలరు. ప్రకటించుటకు అవసరమయ్యే వాటిని గూర్చి దేవుని ఎలా అడుగగలరు? ఆలోచించాలి! క్రైస్తవులమైన మనకో మహద్భాగ్యముంది.. అదే బైబిలు! బైబిల్లోగల దేవుని చిత్తాన్ని గ్రహిస్తుంటే ఆయనను ఆరాధించక ఉండలేం. కాబట్టి నిత్యము ఆరాధించగలం. తద్వారా మన పిల్లలకూ అదే అలవాటవుతుంది. అందువల్ల కుటుంబం ఆశీర్వదించబడుతుంది. అనేకులకు ఆశీర్వాదకరంగా మారుతుంది. దేవుడట్టి విధంగానే ప్రతి కుటుంబమూ ఉండాలని 2లో

హత సాక్షులు — TV బోధకుల మాటల గారడీ 2లో
మారుటే నూతనత్వం! — క్రమం X అక్రమం (ఎడిటోరియల్) 3లో
నేటికి స్వాతంత్ర్యం రాని క్రైస్తవ్యం 4లో
తెలుసుకుందాం! 5లో
ప్రార్థించు — బైబిలుపై సందేహాలు, ప్రశ్నలు - జవాబులు 6లో
గందరగోళం సృష్టిస్తున్న పాస్టర్లు 7లో
క్రీస్తునందు సహోదరుల కోరికపై.. ప్రతిస్పందన 8లో

North East West South

## శరీరధారులు దేవుడు కాలేరు!

మన ప్రభువైన యేసుక్రీస్తు కూడా శరీరధారే

చదవండి! చదివించండి!! నిజానిజాలు గ్రహించండి!!!


బైబిల్ ప్రామాణికంగా బ్రదర్ వైకెయార్ విశ్లేషనాత్మక రచన తదుపరి సంచికల్లో..




కడపలో

## ఢీ అంటే ఢీ

కడప ఉప ఎన్నికల్లో ఎవరికి వారే ముందంజలో ఉండేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రతివారు గెలుస్తామన్న భరోసానే కల్గిస్తున్నారు. మెజారిటీ విషయమై ఒక్కొక్కరిది ఒక్కో అభిప్రాయం. రాష్ట్రమంత్రులు కడపలో ప్రతి ప్రాంతాన్ని చుట్టేస్తున్నారు. ఇప్పటికే ప్రజల్లో జగన్ యెడల ఉన్న విముఖతను అవకాశంగా మలచుకొనేందుకు ద్వితీయ తృతీయ శ్రేణి కేడర్లను కాంగ్రెస్ తన వైపు తిప్పుకుంటుంది. జగన్ శిభిరంలో నిన్నటివరకు ఉన్న ఎమ్మెల్యే కమలమ్మ ఎట్టకేలకు కాంగ్రెస్‌తోనే ఉంటానన్నారు. ఇదోరకంగా జగన్ కు ఇబ్బందికరంగానే ఉంటుందని భావించొచ్చు. తెలుగు దేశం కూడా ఉధృతంగానే ప్రచారం చేస్తుంది. కేడర్‌లో బలం కొంత లోపించినట్లు అన్పిస్తోంది. ప్రచారానికి చంద్రబాబు వెళ్తున్నారు. కడపలో కాస్తోకూస్తో బలం ఉన్న కొందరు నాయకులు ప్రచారంలో పాల్గొనకపోవుటకు ఇష్టపడుట లేదని తెలుస్తోంది. ప్రచారంతో చంద్రవాబు ఎంతవరకు నెగ్గుకొస్తారో చూడాల్సిందే. ఇక జగన్ శిభిరం ప్రయత్నాలకు లోటేమీ లేదు. మీడియా చేతిలో ఉంది. తమ మీడియాలో వస్తున్న అన్ని వార్తలు చూచేవారికి నిజం అన్పించేట్లున్నాయి. రెండు లక్షల మెజారిటీ పైనే వస్తుందన్నది జగన్ వర్గీయుల భరోసా. వస్తే ఆస్తులు రాస్తామన్నది కాంగ్రెస్ నాయకుల ప్రతిస్పందన. ఇద్దరి అవినీతి మధ్యన మేము గెలుస్తామన్నది తెదేపా వాదన. ఈ ఎన్నికల పుణ్యమాని ప్రజల్లో చీలిక స్పష్టంగా కన్పడుతుంది. ఎన్నికల తర్వాత పరిణామాలెలా ఉంటాయోనన్న మీమాంశలో కడప ప్రజలు ఉన్నట్లు వారి మాటలను బట్టి గ్రహించొచ్చు. ఇక ధన ప్రవాహానికైతే అంతే లేదు. ఖర్చుపెట్టేది వీరే.. విమర్శించుకొనేది వీరే! ఇలాంటి వాటిని చూచి రాజకీయాల్ని ఆసహ్యించుకుంటున్న యువతకు లోక్‌సత్తా అధినేత జయప్రకాశ్ మీరు అసహ్యించుకోవాల్సింది రాజకీయలను కాదు రాజకీయాల్లోనున్న అవినీతిని అన్నది గుర్తుంచుకోండని హితవు చెబుతున్నారు.



## గాంధీతో నాకు పోలికా..? : అన్నాహజారే

- ఆయన పాదాల చెంత కూర్చోడానికి అర్హత లేదు.
- బేలెట్ పేపర్లో ఎవ్వరికీ ఓటు వేయట్లేదు. అన్న ఆప్షన్ ఉండాలి.
- అభ్యర్థుల్ని రీకాల్ చేసే పరిస్థితి ఉండాలి.


## రాష్ట్రానిది 8వ స్థానం

పంచాయితీ రాజ్ సంస్థలైన గ్రామ పంచాయితీలు, మండల జిల్లా పరిషత్‌లలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్రప్రభుత్వం పంచాయితీ రాజ్ చట్ట నిబంధనలను సవరించింది. దానివల్ల మహిళలకు సగం శాతం రిజర్వేషన్లు కల్పించిన రాష్ట్రాలలో మన రాష్ట్రం 8వ స్థానంలో ఉంది.

### టూకీగా...

- రాష్ట్రంలో అకాల వర్షాలు అనేక ప్రాంతాల్లో రైతులకు ఇకట్లు... సహకరిస్తామంటున్న ప్రభుత్వం.
- జగన్ వెంటున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు అధిష్టానం చెక్. అదే బాటలో పిఆర్పీ కూడా.
- భూ పందేరాలకు స్వస్తి. ఇష్టారాజ్యంగా ఇకపై భూములిచ్చేందుకు అవకాశం ఉండదు. మార్గదర్శకాలు రూపొందిస్తున్న ప్రభుత్వం.
- ప్రజల యొద్దకు ముఖ్యమంత్రి మరో యాత్ర.. 'ప్రజాపథం'

★ నేను మొర్రపెట్టు దినమున నా శత్రువులు వెనుకకు తిరుగుదురు దేవుడు నా పక్షమున నున్నాడని నాకు తెలియును




★ ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడైయున్నాడు మరణ పర్యంతము ఆయన మనలను నడిపించును.
★ ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను

(మొదటిపేజీ తరువాయి)

ఆశిస్తున్నారని బైబిలు చెబుతుంది. కుటుంబములు దేవుని చిత్తానుసారంగా కలుగజేయబడినవి. ఆ కుటుంబములో మనమో భాగమవుట ఆయన సంకల్పం. అందునుబట్టి మనము 'దేవునికి స్తోత్రము' చెల్లింపబద్ధులం. మనం కుటుంబంతో సహా దేవుని నిత్యము ఆరాధిస్తే ఆయనచే నిర్మించబడిన మన శరీరము ఆయన చిత్తప్రకారము పాడవకుండా చూచుకొనుట ఆయనకు తగును. ఈ విషయాన్ని బైబిలును కలిగిన వారే ఎరుగకుంటే ఇక ఇతరులకెవరు చెప్తారు?! మనం కట్టిన నిర్మాణాలనే పాడవకుండా ఎప్పటికప్పుడు మనం పర్యవేక్షిస్తుండగా.. మరి ఘనమైన, ఆయన నిర్మాణాలమైన మనల్ని ఆయన పరిరక్షించడా? అది దేవునికి అల్ప విషయము. అది ఆయన ప్రణాళికలో ఓ భాగమే సుమా! కాబట్టి సర్వలోకులకు తండ్రియైన దేవుడు, మన ప్రభువైన యేసుక్రీస్తు నిత్యారాధకులే సుమా! అట్టి దేవున్ని బైబిల్లో వ్రాయబడిన వాటిని చదివి గ్రహించాలి. దాన్ని బట్టి మాత్రమే మనము నిత్యమూ ఆరాధించాలి. అలా కాకుండా మీకు నచ్చినట్లుగాని, మిమ్మల్ని నడిపే నాయకుల ఇష్టప్రకారం గాని ఆరాధించుట తగదు. అట్టివారు దేవునికిష్టులుకారు. ఎప్పటికీ కాలేరు. ఎందుకంటే అట్టివారి ఆరాధన వ్యర్థమంటోంది బైబిలు.

**– 'మీరు' నియమించిన 'మీ' పారంపర్యాచారముల వలన దేవుని వాక్యమును 'నిరర్థకము' చేయుదురు.**

కాబట్టి దైవచిత్తానుసారంగా ఆయనను, ఆయన కుమారుడైన యేసుక్రీస్తుని నిత్యము ఆరాధించు కోవలో అందరూ ఉండాలని ఆశిస్తున్నా. నిత్యారాధకులైన మన తండ్రియైన దేవునికి, ఆయన కుమారుడైన యేసుక్రీస్తుకి స్తోత్రము చెల్లిస్తున్నా.

వాక్యమైన యేసుని నిత్యం ఎరగండి, ఆరాధించండి.. అప్పుడే తండ్రియైన దేవున్ని సుళువుగా ఎరుగగలరు, ఆరాధించగలరు. యేసుని ఎరిగితే.. దేవున్నెరిగినట్లే నని బైబిలు భరోసానిస్తుంది.

**(క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికగా తొలినాళ్లనుంచి ప్రభువైన యేసుని మహిమపరుస్తున్నాం. తద్వారా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. లోపల పేజీల్లో బైబిలు సంబంధించిన అనేక వివరణలు ఇస్తూ విశ్వాసులను కాపర్లను బలపరుస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. అందెట్టి సందేహాలు, ప్రశ్నలున్నా కార్యాలయానికి ఉత్తరం వ్రాయుట మరువకండి. -ఎడిటర్)**

# హత సాక్షులు



బ్రదర్
**ఎస్.ఆర్.తిరుగుళ్ల**
చీపురుపల్లి

మరియు ఆయన అందరితో ఇట్లనెను - ఎవడైనను నన్ను వెంబడింపగోరిన యెడల తన్నుతాను ఉపేక్షించుకొని, ప్రతిదినము తన సిలువను ఎత్తికొని నన్ను వెంబడింపవలెను. తన ప్రాణమును రక్షించుకొన గోరువాడు దానిని పోగొట్టుకొనును, నా నిమిత్తమై తన ప్రాణమును పోగొట్టు కొనువాడు దానిని రక్షించుకొనును. (లూకా 9:23,24)

ఇతియోపియా పట్టణములో మత్తయి కత్తి ద్వారా చంపబడి హతసాక్షి ఆయెను. మార్కు అలెగ్జాండ్రియా వీధులలో క్రూరముగా యీడ్వబడి ప్రాణమునర్పించెను. గ్రీస్‌లో లూకా ఒలీవ (ఆలివ్) చెట్టుకు వ్రేలాడదీయబడి చంపబడినాడు. కాగా మరుగుచున్న నూనెలో విసిరి వేయబడినా మరణించక (అద్భుతము!) చివరకు పద్మాసులోయలో పడవేయబడి ప్రకటన గ్రంధమును వ్రాసిన పిదప యోహాను నిద్రించినాడు.

అయితే పేతురు రోమాలో తలక్రిందులుగా సిలువవేయబడి చనిపోగా యెరూషలేములో యాకోబు శిరచ్ఛేదనము చేయబడి అశువులు బాసెను. చిన్న యాకోబు మాత్రము ఎత్తైన ఆలయశిఖరమునుండి క్రిందికి విసరబడి కుమ్మరి వాని కర్రతో మరణమగునంతవరకు కొట్టబడినాడు. బ్రతికియుండగానే పదునైన కత్తులతో చర్మము వూడదీయబడి ప్రాణము కోల్పోయినవాడు బర్తొలోమయి. ఇతడే నతనయేలు. నాటి పంజాబు వంటి ఉత్తర భారత ప్రాంతములో కూడా సువార్త సేవలో పయనించినాడట. మరియు అంద్రెయ ఎక్స్ (×) ఆకృతిలోగల సిలువకు కొట్టబడి దానిపై మరణ పర్యంతము సువార్త ప్రసంగము చేసెను.

అటులనే తోమా (థామస్) హతమును గూర్చి మనకు తెలియును. దక్షిణ భారతావనిలోని మద్రాసు (నేటి చెన్నై) పట్టణములో తరుమబడి శూలములతో పొడిచి చంపబడెను. మంచి యూదాను వాడియైన బాణములు వేసి చంపిరి. ఆలాగుననే జనులు రాళ్లతో కొట్టి శిరచ్ఛేదనము చేసి మత్తీయను చంపిరి. బర్నబా సల్నిక అనబడు స్థలములో రాళ్ళతో కొట్టబడి చంపబడెను. పశ్చిమ ఆసియాలో ఫిలిప్పును బలముగా రాళ్ళు రువ్వి చంపిరి. సీమోను పెడరెక్కలు విరువబడి సిలువ వేయబడి దివంగతుడాయెను. అనేక చిత్రహింసలు చేయబడిన తరువాత అపొస్తలుడయిన పౌలు రోమాలో నీరో చక్రవతిచేత శిరచ్ఛేదము గావించబడి మృతిపొందెను.

పైనుదహరించబడిన వారికి పూర్వమే భక్తుడైన స్తెఫను మీద పడి జనులాతని పట్టణపు వెలుపలికి వెళ్లగొట్టి రాళ్లు రువ్వి చంపిరి. (అపొ.కా. 7:57,58)




ఆరార్కే మూర్తి – చైర్మన్

RRK'S SPIRITUAL AND CHARITABLE TRUST

మీ ప్రయాసము ప్రభువునందు వ్యర్థము కాదని యెరిగి, స్థిరులును కదలనివారును, ప్రభువు కార్యాభివృద్ధియందు ఎప్పటికిని ఆసక్తులునైయుండుడి. 1 కొరింథి 15:58

**ప్రియమైన పాఠకులకు,**
యేసు నామమున శుభములు.

దేవుడు నాకిచ్చిన దర్శనమును బట్టి 2010 సంవత్సరం సెప్టెంబర్ 28 వ తేదీన **ఆరార్కేస్ స్పిరిట్యువల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్** స్థాపించటం జరిగింది. ఈ సంస్థ ద్వారా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలని మా ఆశ. అంతే గాక సమాజానికి శ్రేయస్కరమైన దాన ధర్మ కార్యక్రమాలతో పేదపిల్లలకు, విధవరాండ్రకు, వృద్ధులకు సహాయపడాలని మా కోరిక. ఈ సంస్థకు మేనేజింగ్ ట్రస్టీగా నా కుమారుడు రాయసం పృధ్వీరాజ్ సేవచేస్తున్నాడు. ఇంకా కొందరు సభ్యులు ట్రస్టీలుగా పనిచేస్తున్నారు. గనుక ట్రస్ట్ చేపట్టే కార్యక్రమాల కోసం మీ అనుదిన ప్రార్ధనలలో జ్ఞాపకం చేసుకోవల్సిందిగా కోరుతున్నాను. ప్రేరేపించబడిన వారు మీ విరాళములను యం.ఓ. ద్వారా, చెక్‌లు ద్వారా, డిడి ద్వారా గానీ ఈ క్రింది చిరునామాకు మాత్రమే పంపించగలరు.

*గమనిక* :
ఆరార్కే గారి ట్రస్ట్‌కు, విజయవాడ నుండి ప్రచురింపబడుచున్న స్పందన ఆధ్యాత్మిక మాస పత్రికకు గానీ, సేవియర్స్ హార్ట్‌బీట్ మినిస్ట్రీస్‌కు గానీ ఎటువంటి సంబంధము లేదు.

దైవాశీస్సులు
క్రీస్తు నందు మీ – ఆరార్కే మూర్తి.
email: acharyarrk@yahoo.com
website: www.acharyarrk.com

ఆరార్కేస్ స్పిరిట్యువల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్

भारतीय स्टेट बैंक State Bank of India With you - all the way

రామంతా పూర్ బ్రాంచ్,
హైదరాబాద్ – 13 ట్రస్ట్ అకౌంట్.
Trust A/C No. 314 813 56855


చిరునామా : 210, ఫేస్ 2, రాధాదేవి అపార్ట్‌మెంట్స్ నెహ్రూ నగర్, రామంతాపూర్, హైదరాబాద్ - 13
ల్యాండ్ లైన్ : 040 - 27030205 సెల్ నెం : 98859 21360, 8121713172.


## అవునా? కాదా? TV బోధకుల మాటల గారడీ

ఒక్కసారి కూడా అడుక్కోకుండా విశ్వాసం మీద మాత్రమే సేవను, ఆత్మలను కట్టిన ఆ దైవజనులకు, కించిత్ బిడియం కూడాలేకుండా ప్రతిరోజు పోటీపడి మరీ అడుక్కొంటున్న ఈ టి.వి. దైవజనులను పోల్చి ఒక్కసారి దీర్ఘంగా ఆలోచించండి.

ఎప్పుడైతే ఒక దైవజనుడి శరీరం సుఖానికి అలవాటు పడుతుందో అప్పటినుండి ఆ దైవజనుడి ఆత్మీయ పతనం ప్రారంభం అవుతుంది. కాని ఇది మిగతా మనుష్యులకు తెలియదు.

ప్రతిరోజు టి.వి. ఎక్కువ ఛానల్స్‌లో కనపడే మరొకడు ఇలా చెప్పడం విన్నాను... ఈ పరిచర్యకు నెలకు ఇన్ని లక్షలు ఖర్చు పెడుతున్నాను... కాలేజ్ పిల్లలకు ఫీజులు ఫ్రీగా కడుతున్నాను, కాబట్టి మీ కానుకలు ధారాళంగా పంపండి. ఒక్కరికి లేదా ఇద్దరికి ఫ్రీగా ఫీజుకట్టి, లక్షలలో కడుతున్నాము అన్న భావన వచ్చేలా "మాటల గారడీ" చేస్తూ 'కోట్లలో కానుకలు' కొల్లగొడుతూ అనుదినం బహుగా సుఖపడటానికి అలవాటు పడ్డారు. కుటుంబం అంతటికీ కనీసం డొక్కుసైకిల్‌కి కూడా గతిలేని స్థితి నుండి (వారి మాటలలోనే) ఈనాడు కుటుంబంలో ప్రతి ఒక్కరూ, ఒక్కొక్క కారులో తిరుగుతున్నారంటే టి.వి.లలో వచ్చే సువార్త కార్యక్రమాలు వీళ్ళ కుటుంబాలకు మాత్రం ఎంత దీవెన కరంగా ఉన్నయో బాగా అర్థం చేసికోవచ్చు.



**పాస్టర్ పి. పాల్ రాజ్, (గుంటూరు) రచించిన 'నా జనుల నాశనము చూసి' పుస్తక సౌజన్యంతో**

**గమనిక**

(6x15 cm మధ్యపేజీల్లో) క్రైస్తవనాడులో ప్రకటించుటకు కనీస ధర వెయ్యి రూపాయలు మాత్రమే! అందుకు అనుకూలమైన వారు మాత్రమే సంప్రదించగలరు. అనవసర చర్చలు, కాల యాపన నియంత్రించుటకే ఈ విధంగా తెలియ జేస్తున్నాం. -ఎడిటర్


యెహోవాయందు నమ్మకముంచువాడు వర్థిల్లును-బైబిల్

SAHITHI CERAMICS
ALL WALL & FLOOR TILES



SANITARY WARE

#48-1-22/2, Srinagar, Near Ramatalkies, Visakhapatnam-16
Phone : 0891-6455880, Mobile : 92 91 49 18 15

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి: 6 సంచిక: 17 16-30 ఏప్రిల్, 2011

★ ★ ★

# క్రమం x అక్రమం

సృష్టిలో ప్రతిదానికి ఓ క్రమం కన్పడుతుంది. ప్రతి దేశం అమలుపరచే రాజ్యాంగంకూడా ఓ క్రమ పద్దతిలో ఏర్పరచిందే. ఆ రాజ్యాంగాన్ని తూచ తప్పక అందరూ పాటిస్తే ప్రపంచమంతా సుఖశాంతులుంటాయి. ఆ క్రమానికి విరుద్ధంగా ప్రవర్తిస్తే అది అక్రమం.అలా ప్రవర్తించు వారిని శిక్షిస్తారు. మనకు తెలిసిందే. మనమేర్పరచుకున్న ప్రతి కట్టడ క్రమంగా అందరూ పాటించుట విశ్వశాంతికి కారణమవుతుంది. అనేకులు ఆయా కట్టడలను బేఖాతరు చేస్తూ తమ ఆధిక్యానికై ప్రాకులాడుట చూస్తుంటాం. తద్వారా మరెందరో ఇబ్బంది పడుటా చూస్తున్నాం. ఆధిపత్యపోరుకై ప్రయత్నించువారు కట్టడను మీరక తప్పదు. అలాంటి మనస్తత్వమే వారికి శావి జీవితంలో నామరూపాల్లేకుండా చేస్తుందన్నది చరిత్ర సత్యం. చరిత్ర వర్తమానంలో ఎవరికైనా పాఠమవ్వాలే గాని గుణపాఠం కారాదన్నది గమనార్హం. చరిత్రను పాఠంగా నేర్చుకున్న ప్రతివారు తమ బ్రతుకుల్లో క్రమం తప్పరు. అందుకై అహర్నిశలు శ్రమిస్తారు. సృష్టిలో కన్పించే క్రమం నిరంతరం మనకు కనువిప్పు కలుగజేస్తూనే ఉంటుంది. గమనించి ఆచరిస్తే సరి! సృష్టే 'క్రమం'తప్పితే... వినాశనమే మిగిలేది. అందుక్కారణం కూడా మన 'అక్రమమే' అంటున్నారు పర్యావరణ వేత్తలు. దేవుడు తన వాక్యమునకు ఓ క్రమం ఏర్పరచారన్నది బైబిలు స్పష్టీకరించింది. అంటే దేవున్నెరుగుటకూ ఓ క్రమముంది. లేకుంటే అక్రమము విస్తరించి దేవుని ఎవరూ ఎరుగలేరు. ఇహ, పరలోకసంబంధాల్లో 'క్రమం' అన్నది ప్రాముఖ్యమైంది. దాన్ని మీరిన వారందరూ 'అక్రమం' చేయువారే! అక్రమం విస్తరించుట చేత అనేకుల్లో ప్రేమచల్లారునని యేసుక్రీస్తు కచ్చితంగా తెలిపారు. దేవుని సృష్టిలో ప్రతి జీవరాశిలోను మనయెడల క్రమం తప్పని విధానంతో ప్రేమను చూడగలం. దేవునిచే మనకివ్వబడిన సృష్టి అధినాయకులమైన మనలో ప్రేమే లేకుంటే...? జరిగే తీవ్ర పరిణామాలు వ్రాసేందుకు ఈ రాతలు సరిపోవు! ప్రేమను పెంచుకుందాం.. పంచుకుందాం. ప్రతి విషయాలోను క్రమాన్ని ఎరుగుతూ మన బ్రతుకుల్లో అమలుపర్చుకొనేందుకు నిరంతర ప్రయత్నంలో నిమగ్నమౌదాం! అట్టివారికి దేవుడే తోడుంటారు.

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"


వై.కె.

# మారుటే నూతనత్వం



– వై.ఎల్. రవిరాజు

క్రైస్తవుల్లో అనేకులు ఏ పనికైనా 'దేవుని చిత్తం' అని అంటుంటారు. సమస్తం ఆయన స్వాధీనంలోనే ఉన్నాయని, సర్వసృష్టి దేవుని ఆధీనంలోనే ఉందని కూడా ప్రసంగాలు చేస్తుంటారు. గాని వారి జీవితాలు మాత్రం దేవుని చిత్తానికి బహుదూరంగా ఉన్నాయని వారి ప్రవర్తనబట్టే గ్రహించగలం. మాటల్లో ఉన్న దేవుని చిత్తం వారి ప్రవర్తనలో ఎందుకు లేదని ఆలోచిస్తే.... వారు చేస్తున్నదే దేవుని చిత్తం అని అనుకుంటున్నారు.. కాని దేవుని చిత్తం ఏమిటో తెలుసుకోలేక అజ్ఞానంలో నిర్జీవంగా బ్రతికేస్తుంటారు. దేవుడు తన జ్ఞానాన్ని క్రైస్తవులమైన మనకు ఇస్తే కొందరి అజ్ఞానం బట్టి అనేకులు తప్పుడు త్రోవలో వెలుతున్నారు. ఇది వారి జీవితాలకే శ్రేయస్కరం కాదు. ఇలా అనేకులు దేవుని ఉన్నతమైన మార్గం నుండి తొలగిపోయి దేవునిలో వ్యర్థులుగా బ్రతుకుతూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. తద్వారా నరకానికి పాత్రులవుతున్నాం^ు. అందుకే క్రైస్తవులుగా దేవుని నమ్మి బ్రతుకుతున్నవారు బహు జాగ్రత్తగా ఉండాలి.



★ **దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి.**

దేవుని మార్గం ఎరిగి దానిని పరీక్షించి ఆ మార్గంలో నడిచేవారే దేవుని చిత్తాన్ని తెలుసుకున్నవారు. అలాగే మనం చేసే ప్రతి పని కూడా దేవునికి అప్పగిస్తే ఆయనే అన్నివిధాల సఫలం చేస్తారు. ఎందుకంటే ప్రతి విషయం కూడా దేవుని స్వాధీనంలోనే ఉన్నాయనుట నిస్సందేహం. సమస్త సృష్టిని తన స్వాధీనంలో ఉంచుకున్న దేవుడు, మన జీవితాలను కూడా ఆయన స్వాధీనంలోనే ఉంచుకోవాలన్న ఆసక్తి కలిగియున్నారు. అలా మనముంటే మన బ్రతుకులు దేవునిలో పండుట తథ్యం. ఇది అనేక క్రైస్తవుల జీవితాల్లో జరిగిందే. ఉదాహరణగా బైబిల్లో యేసుక్రీస్తు, ఆయన శిష్యులు, పౌలు ఇలా అనేకులు తమ జీవితాల్లో దేవుని చిత్తం కడవరకు నెరవేర్చినవారే. అందుకు దేవుడు వారికి అంతులేని ఘనతను ఇచ్చారన్నది మనకు తెలిసిందే. ఇందునుబట్టైనా మన చిత్తాలను ప్రక్కనబెట్టి దేవుని చిత్తం మన జీవితాల్లో నెరవేరిస్తే మన జీవితాలు కూడా ఆశీర్వాదంగా మారుతాయి. అనేకులకు ఆదర్శప్రాయంగా ఉంటాయన్నది నిర్వివాదం. క్రీస్తులో ప్రతి దినం మన జీవితాలు మారుట దేవుని చిత్తం. అదే ఇతరులకు మాదిరిగా అన్పించే, కన్పించే నూతనత్వం.

**చేసింది చేసినట్లు... చేయంది చేయనట్లు... చెబుతుంది 'క్రైస్తవనాడు'. అందెట్టి పక్షపాతమూ లేదు. తరతమ బేధాలు అసలే లేవు. లోక ఐశ్వర్యాల కోసం కాదు మా ఆరాటం! క్రీస్తు ఐశ్వర్యం కోసమే మా పోరాటం!! పొందిన క్రీస్తు ఐశ్వర్యాన్ని అనేకులకు చేరివేయుటకే మా ఆరాటం!!! తద్వారానే 'క్రైస్తవనాడు'కు ఆశీర్వాదమన్నది బాగుగా ఎరిగినవారం. అందుకు సహకరిస్తున్న మీకూ మా వందనం.**

**మే నెల నుంచి ప్రతి నెల 10 మరియు 25వ తేదీల్లోపలే క్రైస్తవనాడు రెండు పేపర్లు పాఠకుల చేతుల్లో ఉంచేందుకు ప్రయత్నిస్తున్నాం. దేవుని దయతోబాటు మీ ప్రార్థనా సహకారాలు మాకు మరింత అవసరం. ప్రార్థనలతో సహకరిస్తారు కదూ...!** -ఎడిటర్.



**మీ పనివారికి అవసరమైనంత జీతం ఇస్తున్నారా? లేక మీ అవసరాలే ఎక్కువై వారినే మీ గురించి ప్రార్థించమంటున్నారా?**

**గమనిక :** మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు.

మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

వై.కనకరాజు, వై.ఎల్. రవిరాజులు వ్రాస్తున్న ప్రతి వివరణ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

**CHRISTAVANAADU**
**ON LINE A/C**
Current Account No. : **13 96 111 00 00 00 52**
**Andhra Bank,** Adarsh Nagar Branch, Visakha-530 040.

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

సం॥ చందా ₹ **200**/-లు. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం భాద్యత వహించలేం. చందాలు ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకోండి. వెంటనే ఈ దిగువ నంబర్లకు తెలియజేయండి. మీరలా చేయుట వల్ల మోసగాళ్లను అరికట్టవచ్చు. -ఎడిటర్.

**ఫోన్స్: 9490266640, 9346960601.**

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి.మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : వై.ఎల్. రవిరాజు

**'ఆత్మలను' సంపాదించమని సేవకులకు దేవుడాజ్ఞాపిస్తే 'అభిమానులను' సంపాదించుకొంటున్నారు.**
**-పాస్టర్ పి. ఉపేందర్, హైద్రాబాద్.**

# నేటికి స్వాతంత్ర్యం రాని క్రైస్తవ్యం

## అంశం : మతమనే ముసుగులో మగ్గుతున్న క్రైస్తవ్యము

(నాల్గవ భాగం)



**పాస్టర్ కె. సుందర్ రాజు**

1. కులపరమైనవి వర్తించవన్నారు. కనుక అక్కడే యస్.సి. కులస్తులు, బి.సి.సిలుగా మార్చివేయబడ్డారు. కానీ అక్కడ ఏ కులస్తుల ధృవీకరణ పత్రము మారలేదు. ఇక్కడే మన పోరాటము ఆరంభించాలి అని బి.సి.సి. క్రైస్తవులు గుర్తించాలి.

2. మత పరమైనవి వర్తిస్తాయి అన్నారు. అలా తీసుకున్నా 62 సంవత్సరాలుగా అనగా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి క్రైస్తవ భక్తులకు ఏ నిధులు ఏలాంటి రాయితీలు పంచి ఇచ్చినారు? నాటి నుంచి నేటి వరకు కేంద్ర బడ్జెట్ సమావేశాల్లో గాని, రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో గాని ఈ 62 సంవత్సరములు క్రైస్తవ భక్తులకు కులపరంగానూ, మతపరంగానూ ఇచ్చింది ఎంత? మీరు గమనించవలసిన ప్రాముఖ్యమైన విషయములు. కనుక ఇప్పుడు మనమేం చేయాలి?

1. గ్రామీణ స్థాయి నుండి ప్రారంభించి దేశవ్యాప్తంగా ఒక నిర్ధిష్ట పోరాట పటిమను ప్రదర్శించాలి.

2. క్రైస్తవ భక్తులు ఐక్యత కలిగి ఒక వేదికగా మారాలి. ఏక భావం, ఏక హృదయంతో ముందుకు సాగాలి. 3. 62 సంవత్సరాలుగా క్రైస్తవ భక్త జనమునకు కలిగిన నష్టమును లెక్కలు కట్టాలి. 4. న్యాయశాస్త్రపరంగా డిస్ట్రిక్ కోర్టు నుండి హైకోర్టు దాకా, హైకోర్టు నుండి సుప్రీం కోర్టు దాకా ఇప్పటి వరకు మనకు జరిగిన అన్యాయానికి మనకు న్యాయము జరిగేంత వరకు మన పోరాటము ఆగకుండా కొనసాగాలి. 5. ముందు మీరు చేయవలసిన మొదటిపని ఆల్ క్రిస్టియన్ రైట్సు సహవాసముతో మీ చేతులు కలపాలి. ఈ సత్యాగ్రహ కమిటీలు మీ ప్రాంతమున ఉద్భవించాలి. ఇప్పటి వరకు మన ఆర్థిక, సామాజిక, సాంఘీక పరమైన అన్ని విషయములలో న్యాయము జరగక ఎంతో నష్టపోయాము. అష్టకష్టాలు అనుభవించాము. ఆధ్యాత్మిక పోరాట పటిమతో అందరి మేలులను దృష్టిలో ఉంచుకొని, యేసుక్రీస్తు అందరికీ దేవుడు కనుక ఆల్ క్రిస్టియన్ రైట్సు సంఘ బేధము లేకుండా అందరికీ సమానముగా న్యాయము చేయడానికి క్రీస్తు త్యాగ పటిమతో ముందుకు సాగుదాము. ప్రభువు రాకడకు ముందు ఈ ఐక్యతతో అనేకులకు మేలు చేయుటకు కలిసికట్టుగా దేవుని పరిచర్యలో ముందుకు సాగుదాము. అందరి పట్ల క్రీస్తు యేసుకు కలిగిన మనస్సుతో కనికరము చూపుదాము. పరమ జగద్రక్షకుడైన క్రీస్తు నామమును చాటుదాము. దేవుడు మన అందరి కుటుంబాలను భారతదేశములో వున్న ప్రతి కుటుంబాన్ని బహుగా దీవించి రాకడకు సిద్ధపరచును గాక ఆమేన్. మరో ప్రాముఖ్యమైన విషయమును గమనించగలరు. గత కాలంలో అడుగున పడిన వారు ఎవరు అంటే మానవరీత్యా ఈ లోకంలో మనకు ఉన్న కులధృవీకరణ క్షత్రియ రాజులు, అగ్రగణ్యులైన బ్రాహ్మణులు వారి తరువాత కనిపించువారే శూద్రులు. స్వామి వివేకానంద గారు వీరిని గూర్చి ఇచ్చే సాక్ష్యం ఏమిటంటే వారికి కలిగియున్న ఆవేదన ఒక గ్రంథములో వ్యక్త పరచుచున్నారు. శూద్రులకు పరిపాలన చేసే రోజు ఎప్పుడు? బ్రాహ్మణులు పుస్తకాలు రాయడం ఎప్పుడు జరిగినా ఇతరుల భావ స్వాతంత్ర్యాన్ని హరించడమే జరిగింది. మహాభారతం వ్రాసిన వ్యాసుడు పేదలకు శూద్రులకు హక్కులు లేకుండా చేయడం కోసం వేదాలను తప్పుగా అన్వయించాడు.

ఈనాడు బ్రాహ్మణులకు ధార్మికశక్తిని, క్షత్రియులకు రాజ్యాధి కారాన్ని, వైశ్యులకు ఐశ్యర్యాన్ని తమ శ్రమ శక్తి ద్వారా సాధ్యం చేసిన శ్రామికులు ఎక్కడ వున్నారు? తక్కువ కులాలలో పుట్టి భారతీయ సమాజానికి ఆధారభూతమై దేశ చరిత్రలో ఏ యుగంలో కూడా ప్రస్తావనకు నోచుకోని మానవాళి చరిత్ర ఎక్కడ? విజ్ఞానంపై గుత్తాధిపత్యం వహించిన అగ్రకులాల నుంచి శూద్రులు తమకు రావలసిన వాటి కోసం ఏ పాటి చిన్న ప్రయత్నం చేసినా వారి నాలుకలు తెగ్గోశారు. వారిని కొరడాలతో కొట్టారు.

భారతదేశంలో నడిచే శవాలుగా, ఇతర దేశాలలో బరువు మోసే జంతువుల కంతే మిన్నగా ఏమీలేని శూద్రుల బ్రతుకులు ఎలా వున్నాయి. భారతదేశం గురించి ఏమి చెప్పగలను. స్మృతులు నేర్చుకున్న బ్రాహ్మణులు ఇప్పుడు విదేశీ సంస్థలో ఆచార్యులుగా వున్నారు. క్షత్రియులేమో అధికారం చెలాయిస్తున్నారు. బ్రిటిష్ వారేమో ఆ తర్వాత వైశ్యులయ్యారు. శూద్రులలో కూడా బలవంతులు మినహాయింపు పొంది, అధికారాలు పొందుతూ, మరో జాతిని పంచములుగా, వెనుకబడిన వారిగా చేసి బరువులు మోసే జంతువులుగా మార్చారు. వారే నిజమైన భారతీయులుగా ఇప్పుడు మిగిలిపోయారు.

(ఐదవ భాగం వచ్చే సంచికలో..)

**బైబిలుపై అనేకులు లేవనెత్తిన సందేహాలకు, ప్రశ్నలకు జవాబులు తెలుసుకోవాలని ఉందా ..? అయితే చూడండి...**
**www.christavanaadu.com**

**మీ ఉత్తరాలు పంపవలసిన చిరునామా**
**క్రైస్తవనాడు పోస్ట్‌బాక్స్ నెం.- 2, విశాఖ - 40.**

# ఏప్రిల్ ప్రాముఖ్యత.. నాడు!

❖ క్రీ.శ. 1905 లో అల్బర్ట్ ఐన్‌స్టీన్ సాపేక్షసిద్ధాంతాన్ని (థియరీ ఆఫ్ రిలెటివిటీ) ప్రతిపాదించాడు. క్రీ.శ. 1919లో అంతర్జాతీయ కార్మిక సంస్థ స్థాపన.

**ఏప్రిల్ 11**

❖ క్రీ.శ. 1633లో భూమి గుండ్రంగా ఉందన్న కోపర్నికస్ సిద్ధాంతాన్ని బలపరచిన గెలీలియో గెలీలీని రోమ్‌లో మత పెద్దలు విచారించడం మొదలుపెట్టారు.

❖ క్రీ.శ. 1861లో అమెరికా అంతర్యుద్ధం ప్రారంభం. అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన అబ్రహాం లింకన్ (రిపబ్లికన్) బానిసత్వాన్ని పొడిగించేది లేదనీ, పైపెచ్చు నిషేధిస్తామనీ ప్రకటించడంతో ఆ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ 11 రాష్ట్రాలు 'కాన్ఫెడరేట్ స్టేట్స్ ఆఫ్ అమెరికా' పేరుతో ఏకమై అమెరికా నుంచి విడిపోయాయి. నాలుగేళ్ల పాటు సాగిన ఆ అంతర్యుద్ధంలో లింకన్ నాయకత్వంలోని అమెరికా యూనియన్ గెలిచి బానిసత్వాన్ని రద్దు చేసింది.

**ఏప్రిల్ 12**

❖ క్రీ.శ. 1865లో వాషింగ్టన్‌లోని ఫోర్డ్ థియేటర్‌లో నాటకం చూస్తున్న అమెరికా అధ్యక్షుడు అబ్రహాం లింకన్‌ను జాన్‌విల్కీస్ బూత్ వెనక నుంచి తుపాకీతో కాల్చాడు. మార్నాడు ఉదయం 7.22కు లింకన్ మరణించినట్లు ప్రకటించారు.

❖ క్రీ.శ. 1891లో భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్ జననం.

**ఏప్రిల్ 14**

❖ క్రీ.శ. 1945 రెండో ప్రపంచయుద్ధం – ఇటలీలోని జర్మనీ సైన్యం అమెరికా, రష్యా, బ్రిటన్ తదితర దేశాల నేతృత్వంలోని సంకీర్ణ సైన్యానికి బేషరతుగా లొంగిపోయింది. దీనితో పరాజయం పరిపూర్ణమనుకున్న హిట్లర్ మనసులో ఏం ఆలోచించుకున్నాడో ఏమో... అప్పటికి చాలా ఏళ్లుగా సన్నిహితంగా ఉంటున్న ఇవాబ్రౌన్‌ను పెళ్లిచేసుకున్నాడు. తన ఆస్తులన్నీ పార్టీకి చెందాలని ఆఖరి విల్లు, పొలిటికల్ టెస్టిమెంట్లు చేయించాడు. తాను ఎలా ఆత్మహత్య చేసుకోవాలో సూచించామని వ్యక్తిగత వైద్యుడు వెర్నర్ హాస్సేను అడగ్గా సైనేడ్ (విషం) తీసుకుని, తలపై తుపాకీతో కాల్చుకోవాల్సిందిగా అతను సూచించాడు. ఆ సలహా మేకు జర్మనీ డెత్‌స్క్వాడ్ 'ఎస్సెస్' నుంచి సైనేడ్ క్యాప్స్యూల్స్ తెప్పించాడు.

**ఏప్రిల్ 29**

❖ క్రీ.శ.1870 భారతీయ చలన చిత్ర పితామహుడు దాదాసాహెబ్ ఫాల్కే జననం.

**ఏప్రిల్ 30**


MASTER'S COLLEGE OF THEOLOGY (MCT)
(A Theological Institute of Vision Natives)
*Affiliated to Senate of Serampore College (SSC)*




Master's College of Theology (MCT), offers Theological Education under the ministry of *Vision Natives*. MCT trains nationals as Godly and Dynamic leaders to serve their nation. Medium of instruction is English. Courses begin in the third week of June every year. Dedicated men and women above 18 years may apply. Filled in applications are to reach by 15th May.

COURSES OFFERED

| | | | |
|---|---|---|---|
| Bachelor of Divinity (B.D.) | Serampore Degree | 4 Years | Degree Passed from any Recognised University |
| Bachelor of Divinity (B. D) | Serampore Degree | 5 Years | XII / Inter Passed (OR) Equivalent |
| Certificate of Theology (C.TH) | College Diploma | 2 Years | X Passed |
| Pre-Theology | College Certificate | 1 Year | X Passed |

For Application & Prospectus send Rs. 100/- M.O. or Demand Draft in favour of:

Master's College of Theology
Plot No 5-7, Kommadi Road, Madhurawada, Visakhapatnam-530 041, Andhra Pradesh, South India
Phone No : 0891- 2739803 & 2526342 ; E-mail : mctvizag@sify.com

## నమ్మాలి మీరు..!

★ నా జనులలో దుష్టులున్నారు... వారి యిండ్లు కపటముతో నిండియున్నవి, దాని చేతనే వారు గొప్పవారును ఐశ్వర్యవంతులును అగుదురు. వారు క్రొవ్వి బలిసియున్నారు. అంతేకాదు అత్యధికమైన దుష్కార్యములు చేయుచున్నారు... అట్టి వారిని చూచి నేను శిక్షింపకయుందునా? అట్టి జనులకు ప్రతి దండన చేయకుందునా?

చదివారుగా! అది దేవుని మాట. నెరవేరక తప్పదు. ఇప్పటికే అట్టివారెందరో నశించిపోయారు. ఇంకా అనేకులు యేసుక్రీస్తు సేవ పేరున ధనాన్ని సంపాదించి గొప్పవారై విలాసాలు వెలగబెడుతున్నారు. నశించిపోయినవారి కోవలో వీరు చేరకూడదన్నదే మా కోరిక. కాబట్టి దేవుడు శిక్షింపక మునుపే అట్టి ఐశ్వర్యవంతులు మేలుకొనాలని తెలియజేస్తున్నాం.

**ఆచరించాలి మరి..!**

**లోకోక్తి: కృతజ్ఞత అనేది హృదయం నుంచి జనిస్తుంది. గతంలోని దయాగుణాన్ని గణించడానికి దానికి కొంత సమయం పడుతుంది - చార్లెస్ ఇ జెఫర్సన్**

Syam Thota (TSR) యెహోవాయందు నమ్మకముంచువాడు వర్ధిల్లును-బైబిల్

**Sahithi Jewellers**

BODWIN COMPLEX, SHOP NO. : 6
D.NO. : 25-8-270, NEAR READING ROOM,
VISAKHAPATNAM -530 001

Phone : 0891-6588102, Mobile : 8019465576

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ముత్యాల సరాలు మత సిద్ధాంతాలు

అన్ని దేశాలలో, అన్ని సమాజాలలో మతపరమైన కొన్ని నియమాలు ఉంటాయి. కొందరు ఆ నియమాలను ఆధారం చేసుకొని మనుష్యుల నడవడికను నియంత్రించాలని ప్రయత్నిస్తారు. తమకు నచ్చనివాడైతే చాలు మత నియమాలను అడ్డుపెట్టుకుని వాడిని నేరస్తుడిగా నిరూపించాలని చూస్తారు. ఫలానా నియమాన్ని పాటించలేదు గనుక వాడు దేవుడికి వ్యతిరేకి అని ప్రచారం చేస్తారు. కొన్ని నియమాలకు అర్థం పర్థం లేని అపార్థాలను పనిగట్టుకుని కల్పిస్తారు కొందరు.

అలాంటిదే ఒకటి యేసుక్రీస్తు జీవించి ఉండగా జరిగింది. శనివారం ఏ పనులూ చేయకూడదు అని ఒక యూదా మత సిద్ధాంతం వుంది. ఒక శనివారం రోజు యేసు సమాజ మందిరంలో బోధిస్తున్నాడు. అక్కడ కుడిచేయి పడిపోయిన వాడొకడున్నాడు. పరిసయ్యులు, శాస్త్రులు అనే మత ప్రవిష్టులు కూడా అక్కడున్నారు. వాళ్ళు శనివారం రోజున ఆయన ఆ చేయి పడిపోయిన వానిని నయం చేస్తాడేమోనని ఆయన్ని జాగ్రత్తగా గమనిస్తూ ఉన్నారు. యేసుకు వాళ్ళేమి ఆలోచిస్తున్నారో తెలిసిపోయింది. ఆయన ఆ చేయి పడిపోయిన వానితో లేచి అందరి ముందు నిలుచో అన్నాడు. ఈ చేయి పడిపోయిన వాడు నిలుచున్నాడు. ఆ తదుపరి యేసు సభనుద్దేశించి విశ్రాంతి రోజు ఏమి చెయ్యటం న్యాయమని మిమ్మల్ని అడుగుతున్నాను? ఒకరికి మేలు చేయటమా? లేక కీడు చేయటమా? ప్రాణాన్ని రక్షించటమా? లేక నాశనం చేయటమా? అని అన్నాడు. యేసు వాళ్ళ వైపు ఒకసారి చూసి, ఆ చేయి పడిపోయిన వాడితో 'నీ చేయి చాపు' అని అన్నాడు. ఆ చేయి పడిపోయినవాడు యేసు చెప్పినట్లు చేశాడు. అతని చేయి పూర్తిగా నయమైపోయింది. ఇది చూసి ఆ మత ప్రవిష్టులకు చాలా కోపం వచ్చింది. శనివారం పనిచేయకూడదన్న నియమాన్ని తుంగలో తొక్కుతున్నాడు గనుక యేసును చంపాలని ఆలోచించడం మొదలుపెట్టారు.

యేసు చేసింది మేలా? కీడా? అని పాఠకులు ఊహించుకోవచ్చు. అలా ఎందరికో ఎన్నో మేళ్ళు చేసిన క్రీస్తును గురించి తెలుసుకోవాలంటే మా దగ్గర క్రొత్త నిబంధన అనే పుస్తకం వుంది. అందులో ఆయనను వెంబడించిన వారు చేసిన వ్యాఖ్యానాలు, అంగీకరించని వారు చేసిన విమర్శలు ఉన్నాయి. 564 పేజీల ఈ పుస్తకం కావలసినవారు పోస్టుకార్డు మీద వ్రాయండి. ఉచితంగా పంపిస్తాం.

**నిరీక్షణ** — ఇదీ అడ్రసు — పోస్టుబాక్స్ నెం.608, సీతమ్మధార, విశాఖపట్నం-13.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

# తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును




❖ ఒకే పరిమాణంలో ఉన్న ఇనుప గొట్టం, మనిషి ఎముకలను పరీక్షిస్తే ఎముకే బలమైనదని తేలింది.

❖ విటమిన్లలో మొదట కనుక్కొన్నది బి1 విటమిన్‌ని.

❖ బొమ్మలు సేకరించే అలవాటున్న వారిని 'ప్లాంగోనాలజిస్ట్' అంటారు.

❖ ఐదు అచ్చులూ ఉండి, అందులో మూడు అచ్చులు వరసగా వచ్చే పదాలు ఆంగ్లంలో రెండే ఉన్నాయి. అవి... abstemious, facetious.



❖ సగటున 70 కిలోల బరువుండే వ్యక్తి అస్థిపంజరం 13 కిలోలు ఉంటుంది.

❖ స్కాట్లాండ్‌లో కోకాకోలా కన్నా పాపులర్ డ్రింక్.. స్థానికంగా తయారయ్యే ఇర్న్ బ్రూ. ఒకప్పుడు అక్కడ మెక్‌డోనాల్డ్స్ సంస్థ రెస్టారెంట్ తెరిచింది. కానీ, అందులో ఇర్న్ బ్రూ అమ్మడం లేదన్న ఏకైక కారణంతో స్థానికులు ఒక్కరుకూడా ఆ రెస్టారెంట్‌కు వెళ్ళేవారు కాదు.


❖ టర్కీకోడి గుడ్లు పెట్టే గూడును 'క్లచ్' అంటారు.

❖ ప్రపంచంలో ఎక్కువమందికి సాధారణంగా వచ్చే నొప్పి వెన్నునొప్పి అని ఒక అధ్యయనం.

❖ పుట్టిన రెండునెలల తర్వాత కానీ కుక్కలు తోక ఊపలేవు.



❖ ప్రస్తుతం భూమ్మీద 70 లక్షల మంది మిలియనీర్లు ఉన్నారని అంచనా.



❖ ఏదైనా గొప్పగా చెప్పేటప్పుడు 'ఆకాశమే హద్దు (ద స్కై ఈజ్ ది లిమిట్)' అంటాం. ఈ వాక్యానికి మూలం ప్రపంచప్రసిద్ధి పొందిన స్పానిష్ నవల 'డాన్‌క్విక్జోట్'లో ఉంది.

❖ ఎండ్రకాయ(పీత) కొండి విరిగిపోతే దాని స్థానంలో మరో కొండి వచ్చే ఏర్పాటు ఉంది.




❖ జనాభా నిష్పత్తి ప్రకారం ప్రపంచంలోని ప్రతి ఐదుగురిలో ఒకరు చైనీయులే.

❖ ఆవు రోజులో సగటున 13 గంటలపాటు పడుకుని, విశ్రాంతి తీసుకునే స్థితిలోనే ఉంటుంది.

❖ సుమేరు నాగరికత కాలంలో 'బీర్'కు కూడా ఒక దేవత ఉండేది. 'నిన్‌కాశి' అనే పేరుతో ఆ దేవతను కొలిచేవారు సుమేరియన్లు.

❖ 'క్యాట్‌నిప్' అనే మొక్కల ఆకులు పిల్లులపై మాదకద్రవ్యంలా ప్రభావం చూపుతాయి. పిల్లులు వాటి వాసన చూసినా, తిన్నా మత్తులో తేలిపోతాయి.

❖ భూమ్యాకర్షణశక్తిని తప్పించు కోవాలంటే రాకెట్ గంటకు 25 వేలకు పైగా మైళ్ల వేగంతో ప్రయాణించాల్సి ఉంటుంది.



# బైబిలుపై సందేహాలు, ప్రశ్నలు - జవాబులు

-వైకెయార్

★ అజ్ఞానముగా మాటలాడు మూర్ఖుల నోరు మూయించుటే దేవుని చిత్తం.

<u>బైబిల్ బాగోతం పుస్తకంలో కోనా వీరబ్రహ్మం (కృష్ణాజిల్లా) లేవనెత్తిన మరికొన్ని ప్రశ్నలు</u> :

**1. పరలోకపు తండ్రి అసమర్థుడు, బలహీనుడు.** మత్తయి 11:12లో పరలోకరాజ్యం బలత్కారముగా పట్టబడుచున్నది. బలత్కారులు దాని నాక్రమించుకొనుచున్నారు.

**2. యేసును క్రీస్తు అని చెప్పకూడదు.** తాను క్రీస్తునని ఎవరితోను చెప్పవద్దని మత్తయి 16 : 20, మార్కు 8 :30, లూకా 9:21లోనూ ఉంది.

**3.యేసు వచ్చింది ఇశ్రాయేలీయుల కొరకే గాని, ఇతరుల కొరకు కాదు.** ఇశ్రాయేలు ఇంటివారైన నశించిన గొఱ్ఱెల యొద్దకే గాని మరి ఎవరి యొద్దకు నేను పంపబడలేదనెను. మత్తయి 15:24

**4.యేసు పక్షపాతి.** పరలోక రాజ్యపు మర్మములు ఎరుగుట మీకు (శిష్యులకు) అనుగ్రహింపబడియున్నది గాని వారికి (మిగిలిన భక్తులందరకూ) అనుగ్రహింపబడలేదు

**5. నమ్మితే మహిమ, నమ్మకపోతే మాయ (హంబక్!).** సత్యసాయిబాబా హేతువాదుల దగ్గర టక్కుటమారాలు ఎలా చేయలేడో, అలాగే యేసు తన చుట్టు అవిశ్వాసులుంటే అద్భుతాలు చేయలేడు. మత్తయి 13 :58లో ఉంది.

**6.యేసు పేదల పెన్నిధి కాదు, ధనవంతుల తాబేదారు!.** కలిగినవానికే యియ్యబడును, వానికి సమృద్ధి కలుగును. లేనివానికి కలిగినదియు వానియొద్దనుండి తీసివేయబడును. మత్తయి 13:12లో ఉంది.

**7. మనుష్యులు ఏ పాపమైన చెయ్యొచ్చు. కానీ దేవుణ్ణి మాత్రం తిట్టకూడదట!** మనుష్యులు చేయు ప్రతి పాపమును దూషణయు క్షమించబడును గాని ఆత్మ (ఇక్కడ ఆత్మ అనగా దేవుడు) విషయమైన దూషణకు పాప క్షమాపణ లేదు. మత్తయి 12:31లో ఉంది.

ఇలా అనేక ప్రశ్నలు ఆ పుస్తకంలో ఉన్నాయి. తదుపరి క్రైస్తవనాడు పేపర్లలో వాటినీ ఇస్తాం. జవాబులు తెలిసేవాళ్లు వివరంగా వ్రాసి కార్యాలయానికి పంపగలరు.ఆయన వలే అహ్మద్ అలీ అనే ముస్లిం సహోదరుడు 'శిలువే శరణ్యమా?' అన్న పుస్తకంలో ఇలా వ్రాసారు...

**పాపము చేయువాడే మరణము నొందును; తండ్రి యొక్క దోష శిక్షను కుమారుడు మోయుటలేదని కుమారుని దోషశిక్షను తండ్రిమోయడు, నీతిపరుని నీతి ఆ నీతిపరునికే చెందును. దుష్టుని దుష్టత్వము ఆ దుష్టునికే చెందును"** యెహెజ్కేలు 18:20

పై వాక్యప్రకారం నీతిమంతుని నీతి ఆ నీతిమంతునికే చెందుతుందన్న భావాన్ని వ్యక్తం చేసేట్లు పుస్తకరచన సాగింది. యేసునీతి ఆయనకే గాని మరెవరికి పనిచేయదని నిరూపించుటకు పుస్తకంలో అనేక అంశాలను చర్చించారు. వాటిలో ఓ దానికి మునుపటి క్రైస్తవనాడులో జవాబు ఇవ్వడం జరిగింది. ఆ క్రైస్తవనాడు పేపరును పుస్తకంలో గల కాకినాడ అడ్రసుకు పంపుతున్నాం. మిగతా వివరణ తదుపరి సంచికల్లో ఇస్తాం.



**అవిధేయులుగా ఉండే దేవుని కార్యాలు మీ యెడల జరగకుండుటకు మీరే కారణమౌతారు.**

**- బ్రదర్.రత్నకుమార్**

## టిప్స్

✻ గాజు సామాగ్రిని శుభ్రం చేసేటప్పుడు సబ్బు నీటికి గుప్పెడు ఉప్పును కూడా జోడిస్తే అవి కొత్తవాటిలా మెరుస్తాయి.

✻ టమాటా సూప్ మరింత ఆకర్షణీయంగా ఉండాలంటే కొద్దిగా బీట్‌రూట్ తురుమును కలిపితే సరిపోతుంది.

✻ కర్పూరం బిళ్లలను పొడి చేసి నీళ్లలో కలిపి సీసాలో పోసి దోమలు ఎక్కువగా ఉన్నచోట చల్లితే.. వాటి బెడద తగ్గుతుంది.



# ప్రార్థించు

సహోదరి **వివేకవతి. జో** విజయనగరం



*ప్రణమిల్లి - ప్రస్తుతించి - మోకరించి -ప్రార్థించు*

*ప్రతి క్షనం - ప్రతి దినం - ప్రతిచోట -ప్రతి దానికొఱకు -ప్రార్థించు*

*ప్రభుచేసిన - మేలులు తలచి కృతజ్ఞతతో - ప్రార్థించు*

*ప్రభుని ఘనపరచి - కీర్తించి - కొనియాడి - ప్రార్థించు*

*ప్రభునేర్పిన -ప్రార్థన - మరువక - మానక - మనస్సుతో -ఆత్మతో ప్రార్థించు*

*ప్రకృతిని మనకిచ్చి - కృపతో - జీవింపజేస్తునందుకు - ప్రార్థించు*

*ప్రభుక్రీస్తేసుడు - పాపినిపిలిచి - పావన చరితులంజేసినందుకు -ప్రార్థించు*

*ప్రకటించు - ప్రభోదించు - ప్రభువే - నీ, నా -రక్షకుడంచు*

*ప్రత్యక్షమవుతాడు - దూతాళితోడ - యుగాంతవేళ - ప్రార్థిస్తూనే ఉండు.*

## టిప్స్

✻ కిటికీలు, గోడలపై ఉన్న క్రేయాన్ గీతలు తొలగిపోవాలంటే.. వాటిపై టూత్‌పేస్ట్ రుద్ది, పొడివస్త్రంతో నెమ్మదిగా తుడిచి చూడండి.

✻ గాజు వస్తువులు కొత్తవాటిలా కన్పించాలంటే.. గోరువెచ్చని నీటిలో కొంచెం మొక్కజొన్న పిండి వేసి ఆ వస్తువులను పావుగంట నానబెట్టి ఆ తరువాత పొడివస్త్రంతో తుడవాలి.

✻ ఉల్లిపాయ, వెల్లుల్లి తరగగానే చేతుల్ని వంట సోడాతో శుభ్రంచేసుకొంటే.. ఆ పదార్థాల తాలూకు వాసన రాదు.

✻ మార్బుల్ నేల అందంగా మెరవాలంటే.. నీటితో తుడిచే ముందు కాస్త బోరిక్ పొడి చల్లి చూడండి.

✻ టమాటాలను వండటానికి ముందు పదినిమిషాల పాటు వేడి నీటిలో నానబెడితే.. వంటకాలు రుచిగా ఉంటాయి.

✻ చెక్క ఉపరితలం మీద గీతలు పడితే.. ఆ ప్రాంతంలో మైనం రాయండి.


Rakshana Tours & Travel Agency
Regd. by the Govt. of A.P., Regd. No. 1196/2010
"Pray for the peace of JERUSALEM : May they prosper who love you" Psalm 122 : 6
BIBLICAL STUDY TOUR & PILGRIMAGE




ISRAEL I EGYPT I PALSES INE I JORDAN
1 2, 10, 9 days - 7 Times in a Year
Visiting more than 165 Major Historical, Archaeological and Biblical Holy Places from Genesis to Revelation following the route of Exodus and the foot steps of our Lord JESUS CHRIST
Inclusive of Air Tickets, VISA, Border Taxes, Transfers, 5*, 4* & 3* Hotel Accommodation, AC Coaches, Buffet Breakfast, Lunch, Dinner, Entry Fee t all the paid sites, Boat Ride in Sea of Galilee, Peter's Fish Lunch, Nile Cruise Dinner, Tips to Driv rs and Guides, Porterages (No Hidden Cost)

FOOT STEPS OF ST. PAUL
SYRIA | TURKEY | GREECE | PATHOS | RHODES GRETE | SATORINI | ROME | VATICAN
Once in Year // 17 Days
Visiting all the important Places of 4 Missionary Journeys of St. Paul mentioned in the Acts of the Apostles & The Seven Churches of Book of Revelation




All tours organized by
INTERNATIONAL INSTITUTE OF BIBLICAL THEOLOGY, Chennai
With The World Renowned Evangelist and the Bible Scholar REV. DR. SHOWRY BABU KONA
(Israell Govt. Ministry of Tourism's Goodwill Ambassador)

* Baptisms will be given at River Jordan
* Certificate will be issued by the Ministry of Tourism, Israel
* No Arab Muslim Tour Guides with us
* No Duplicate Places will be shown
* For Church Groups special packages are available

రక్షణ టూర్స్ & ట్రావెల్ ఏజెన్సీ
48-8-20/7, మొదటి అంతస్తు, శ్రీ శాంతా కాంప్లెక్స్,
8వ లైను, ద్వారకానగర్, విశాఖపట్నం - 530016

Rakshana Tours & Travel Agency
# 48-8-20/7, 1st Floor, Sri Santa Complex,
8th Lane, Dwarakanagar, Visakhapatnam-530016

Cell : 9949284604, Land No : 0891-3058055,3058033 E-mail : rakshnagroup2011@gmail.com

చాకిరేవు

-ఎడిటర్

# సేవకులా? ఇంటి పనివాళ్లా?!

నేటి దినాల్లో సేవకులమని, ఒకప్పుడు (ఇప్పుడుకాదు!) ఘనమైన సేవ చేసేవాళ్లమని చెప్పుకుంటున్న వారెందరో కనబడ్తుంటారు. ఇటువంటి వారెందర్నో మీరిప్పటికే చూసుంటారు. వారిమాటల్లోనే వారేపాటివారో మనం ఇట్టే గ్రహించొచ్చు. 'ఒకప్పుడు' ఘనమైన సేవ 'కొండాకోనల్లో' చేసామంటారు. అంటే ఇప్పుడు చేయట్లేదనే మనం గ్రహించాలి. సేవచేసేవారికి ధనవంతుల ఇండ్ల యొద్ద పనేంటి? ఆలోచించాలి. దేవుని సేవకు ధనం అవుసరమే కాదనలేం. కానీ ధనవంతులై, సేవాభారం కలిగిన క్రైస్తవులను సేవలో పాలివారనుచేయొచ్చు. అది సేవకు అవసరమే కాదనలేం. అది సేవకు బలం చేకూర్చవచ్చు గాక. కానీ అదే పనిగా వారింట్లో, వారితో పాటే తిరుగుతూ వారికి పనివాళ్ళలా ఉం డాల్సిన అవసరం ఉందంటారా? అలా వారివెంటే ఉం టూ "తమ పబ్బం" గడుపుకునే వారెందరో ఉన్నారని విశ్వాసులే అనేక చోట్ల చెబుతుంటారు. ఇది చాలా బాధాకరం. అటువంటి వారేమి సేవచేయుగలరు? వారికి తమ బ్రతుకులను గూర్చి కించిత్ సిగ్గైనా కలుగదా? అన్నది అనేకుల ప్రశ్న. ఎవరైనా వారినే అలా ప్రశ్నిస్తే వారికి బదులేమి ఇస్తారు? అని కూడా విశ్వాసుల్లోనే ఎందరో అంటుంటారు. అటువంటి సేవకులందరూ సాతాను సంబంధులే! వారిని వెంట తిప్పుకొనువారును సాతానుకు ప్రధాన దూతలే!! ఈ విషయం మనం స్పష్టంగా గ్రహించవచ్చని లేఖనాలయందు నిష్ణాతులైన వారు చెబుతుంటారు. లేఖనాలు, అందున్న దేవుని ఆలోచనలు ఒకవేళ వీరికి అర్థంకాక వీరు ధనవంతుల వెంటే తిరుగుతూ వారిని బుట్టలో వేసుకొని తమ బ్రతుకులను నిర్వీర్యంగా బ్రతకాల్సిన అవుసరమే ఉండదనేది పండితుల వాదన. అలా బ్రతుకుల్ని వెళ్లిబుచ్చే వారికి దేవుడన్నా, దేవుని పనియన్నా భయంలేనివారిగానే మనం భావించొచ్చు. అటువంటి దైవకార్యవ్యతిరేకులకు దూరంగా ఉండుట 'సద్భక్తులకు' మంచిది. తద్వారా దేవునియందు భక్తి, ఆసక్తి గలవారు దేవునికి మరింత ప్రియులవగలరు. ధనవంతుల ఇండ్లంట బ్రతుకులు వెళ్ళదీస్తున్న వీరిని కదిపితే ఆ ధనవంతున్ని పొగడుటకే వీరి పనికిమాలిన జ్ఞానం వాడుతుంటారు. వీరి నోటంట క్రీస్తును గూర్చిన మాటలేరావు. నోరు విప్పితే చాలు ఆ ధనవంతుడ్ని, వారి కుటుంబాన్ని భట్రాజు పొగడ్తలతో ముంచెత్తుతుంటారు. తద్వారా ఆయా కుటుంబాల్ని తమ బుట్టలో వేసుకుంటూ వీరు నరకానికి పోవుట ఖాయమని పండితుల మాట. వీరు పోవుటయేగాక ఆయా ధనిక కుటుంబాల ఆత్మీయ నేత్రాల్ని తమ మాటలగారడీతో మూసి వారిని కూడా నరకానికి చేరువగా తీసుకెళ్తుంటారు. అటువంటి స్థితిలో నేడు ఎన్నో ధనిక క్రైస్తవకుటుంబాలు కనబడ్తాయని దేవుని సేవాభారం కలిగిన వారెందరో చెప్తుంటారు. ఆయా ధనిక కుటుంబాలు వీరి చెరనుండి బయట పడి సత్యము తెలుసుకొని నిజసేవకు సహకరించి ఆశీర్వాదాలు పొందులాగున వారి కొరకు ప్రార్థిస్తుంటామని కూడా చెప్తుంటారు. అంతకు మించి ఏం చేయగలం అని నిట్టూర్పులు విడుస్తుంటారు. దేవునిలో ఎదగాలన్న ఆసక్తిగల వారెవరైనా తమ ధనం నిజంగా సేవచేసేవారికే ఇస్తున్నామా లేదాయని ఒకసారి ఆలోచించుకోవాలి. అలా అందరూ ఆలోచించుట మొదలుపెడితే ఏపనీ చేయకుండా ఎదుటివారిని పొగడుతూ భట్రాజుల్లా వారి బ్రతికేస్తున్న దొంగసేవకుల భరతం పట్టినట్లేనని గ్రహించాలి. నేడు సేవ కొంచెం వెనుకబడుతుందంటే ఇటువంటి మోసగాళ్ళవల్లేనని గ్రహించాలి. వీరి మోసం బయటపడి ధనవంతులు వీరిని తగిలేస్తే వీరు వెంటనే ముందుగా రిజర్వులో ఉంచుకొన్న మరియొకరి పంచనచేరి పోతుంటారే గాని యేసునందు విశ్వాసముంచరు. వారూ తరిమేస్తే ఇంకొకరు అలా చెప్పుకొంటూపోతే ఈ లిస్టుకు అంతే ఉండదు. కొందరు అమాయక క్రైస్తవ ధనవంతులైతే ఈ మోసగాళ్లైన కాపర్ల మాటలు నమ్మి అన్నివిధాలా తమ ధనాన్ని పోగొట్టుకొని చివరకు ధనహీనులైన ఉదంతాలు ఎన్నో. ఆంధ్రా అంతటా పరికించి చూస్తే ఈ విషయం ఇట్టే తెల్సిపోతుందెవరికైనా. విశాఖలో కూడా ఇటువంటి ఉదంతం జరిగిందని చెప్పుకుంటున్నారు. ధనవంతుడైన సహోదరుడొకరు అటువంటి మోసగాళ్ళైన కాపర్ల మాయలోపడి అనేక విధాల ధనం పోగొట్టుకొన్నట్లు తెలుస్తోంది. తన బ్రతుకుకాలం చివరి దశలో సహాయానికై ఆయన వేరొకరి దగ్గరకు వెళ్ళిన పరిస్థితి వచ్చిందని చెప్పుకుంటుంటారు. ఆయన విషయమై అలా జరిగి ఉండుట ఎంతో బాధాకరమని ఎందరో కాపర్లు విశాఖలో సాక్ష్యమిస్తుంటారు. ప్రియులైన క్రైస్తవ ధనవంతులారా! దేవుడు మిమ్మల్ని లోకంలో ఆశీర్వదించింది నిజ సేవకుల్ని గుర్తించి సహకరించాలనికదా! ఒకసారి ఆలోచించాలి. మీ దగ్గర కొచ్చే సేవకులు దేవునిలో ఏ మాత్రం ఎదిగారు. వారికి వారి కుటుంబాలలో వారికి వాక్యపు జ్ఞానం ఎంతుంది? అని చూసుకొని సహకరించండి. మీ యొద్దకొచ్చే కాపర్లైనా, మరే విధమైన పరిచర్య జరిగించువారైనా దేవునియందు తగిన ఫలాలు ఫలించారా లేదాయని చూడాల్సిన బాధ్యత మీదేనని తెల్సుకోవాలి. మీరు సమర్థత గలవారేనని నమ్మి మీకు ధనైశ్వర్యములిచ్చిన దేవుని ఉద్దేశాలను నేరవేర్చండి. తద్వారా దేవున్ని ఘనపర్చండి. మీ సమర్థతను దేవుని యెదుట కనబర్చుకోండి. దేవుడు మీ యందుంచిన నమ్మకాన్ని లోకానికి ఘనంగా చూపేట్లు మీరుండాలి. అదే మీ యందు దేవుని చిత్తమని దేవునికి స్తోత్రములు చెల్లించండి. ఎందరో నిజసేవకులు కష్టాలకడలిలో ఉంటూ ఘనంగా దేవుని పరిచర్యలు చేస్తున్నారు. వారిని గుర్తించి సహకరించుటే దేవుని చిత్తం. అట్టివారి మనోభావాలే మీకీ వ్యాసంగా వచ్చింది. సేవలో ఇట్టి సూక్ష్మమైన సంగతులను జాగ్రత్తగా గమనించాలి. ఈ విషయమై మరోకసారి మీకు తెలియజేస్తూ... మీరు ఎవరికి సహకరిస్తున్నారో చూసుకోమంటూ మిమ్మల్ని ప్రేమపూర్వకంగా కోరుతున్నాం. ఇది ఆంధ్రాలోనే కాదు గాని క్రైస్తవులున్న ప్రతి ప్రాంతపు వారి కోరికని గుర్తుచేస్తున్నాం. ఇటువంటి వెన్నో విషయాలను ప్రభువు మాకిచ్చిన భారాన్ని బట్టి బయల్పరుస్తున్నాం. మా కొరకును మీమీ కుటుంబ ప్రార్థనలలో గుర్తుచేసుకుంటారు కదూ.... అందుకు దేవునికి స్తోత్రము.




విశ్వాసులకు మాత్రమే!

రెండవభాగం

# గందరగోళం సృష్టిస్తున్న పాస్టర్లు

**సేవకులమంటారు.. సేవే ఉండదు!**
**ధనవంతుల చుట్టు తిరుగుతుంటారు.. ధనవంతుల్ని విడువరు! యొడబాయరు!!**
**ఈకోవలో మీ కాపర్లున్నారేమో జాగ్రత్తసుమండీ!!!**



✻ దేవునికి కాకూడదు ఎప్పడూ దూరము - అప్పడు అవుతుంది ప్రతి చిన్న విషయము పెద్ద భారము.

✻ వాక్యము (క్రీస్తు) శరీరధారియై మానవుని కొరకు చేసింది ప్రాణము అర్పణము (నాడు ప్రతి పాపాన్ని క్షమించుట) - గనుక వాక్యమే మానవ జీవితానికి దర్పణము (నేడు ప్రతి పాపాన్ని ఎత్తి చూపుతుంది జగ్రత్త!)

✻ దేవుడు నీ మనసుని అర్థము చేసుకొనే సైకాలజిస్ట్ - దుష్టుడు నీ మనసుని హింసించే శాడిస్ట్.

✻ పుచ్చు కోవడములో లేదు తృప్తి - ఇచ్చు కోవడములోనే ఉన్నది దీవెనలు పొందుటకు ప్రాప్తి.

పాస్టర్ డి. సోలోమోన్ రాజు (విశాఖ)

*లోకోక్తి:* మానవ హక్కులకు గౌరవం లభించినప్పడు మాత్రమే మహిళాసాధికారత సాధ్యమౌతుంది - మనాజ్ అఫ్‌ఖమీ, ఇరాన్ మహిళా ఉద్యమనేత.







లోకోక్తి : మనిషి ప్రథమ విధి తన ప్రత్యేకతను నిలుపుకోవడమే - హెన్రిక్ ఇబ్సన్



## రెవ.డా. వి. రంగరాజు గారూ....
## ఇదేం.. బోధ?!

❑ సిలువపైనుండి యేసు వెళ్లింది సాతాను బంధకాల్లోకా..? ❑ సాతాను బంధకాల్లో అనగా చెరలో ఉన్నవారికి యేసు సువార్త ప్రకటించారా? ❑ ఆ తరువాత మూడవ దినాన అనగా ఆదివారం నాడు తిరిగి లేచారా? ఇదేనా మీ బోధ?




క్రీస్తునందు సహోదరుల కోరికపై..

# ప్రతిస్పందన

★ దేవునిబట్టి నేను ఆయన వాక్యమును కీర్తించెదను ★ యెహోవా వాక్యము యథార్థమైనది

★ ఆయన ఆజ్ఞకు లోబడి ఆయన వాక్యము నెరవేర్చు బలశూరులారా...

**క్రీస్తునందు సహోదరులకు!**

అనేక ప్రాంతాల నుంచి మీవలె క్రైస్తవనాడును, నా కుటుంబాన్ని గురించి తమ తమ స్పందనలను తెలియజేస్తుంటారు. మన ప్రభువైన యేసుక్రీస్తు మాకట్టి భాగ్యాన్నిచ్చినందుకు తండ్రియైన దేవునికి, ఆయన ద్వారా కృతజ్ఞతాస్తుతులతోబాటు 'స్తోత్రము' చెల్లిస్తున్నా. బైబిలును గురించి, యేసును గురించి క్రైస్తవేతరులెందరో విమర్శనా పుస్తకాలు, కరపత్రాలు రాసి పంచుతున్నారు. వాటికి జవాబులిస్తే మనలోను అక్కరగలవారికి అవి మేలు కలిగిస్తాయి. తద్వారా వారందరూ దేవునిచే ఆశీర్వదింపబడతారు. క్రీస్తును అంగీకరించిన తొలినాళ్లలో నాకూ ఎన్నో ప్రశ్నలు ఉత్పన్నమైయ్యేవి. జవాబులకై క్రైస్తవులను సంప్రదిస్తే.. అలా అడక్కూడదు బ్రదర్ అని ఒకరు. మీరే శాఖకు చెందినవారు, ఏ చర్చికెళ్తున్నారన్నవారు మరికొందరు. మీకు అలాంటి అనుమానాలుండకూడదు అన్న వారెందరో! ఇలా ఉండేది వారి ప్రవర్తన. నాకేమో మరింత తెల్సుకోవాలన్న కుతూహలం. జవాబు చెప్పేవారు బహు అరుదు. ఇలా క్రీస్తులో నా జీవితం క్రీ.శ. 1999 నుంచి 2004 వరకు సాగింది. నా ఆసక్తినిబట్టి దేవుడే నన్ను కొందరి దగ్గరికి నడిపారు. మరికొందరి పుస్తకాల ద్వారా తెలిపారు. తర్వాత కాలంలో అతి తొందరగానే అనగా క్రీ.శ. 2004 నుంచి కరపత్ర రచయితనుగా దేవుడు నన్ను తనపనికై వాడుట మొదలుపెట్టారు. క్రీ.శ. 2006కే 'క్రైస్తవనాడు' పేపరుకు ఎడిటర్‌గా సమాజంలో ఘనంగా నిలబెట్టారు. అందుకు 'దేవునికి స్తోత్రము'. తొలినాళ్లలో యేసుక్రీస్తు, బైబిలుపై వచ్చిన,విన్న ప్రశ్నలకు తగిన జవాబులకై నేను పరితపించి బాధపడినట్లు వేరొకరు పడరాదన్నదే నా సంకల్పం. అందుకు అక్షరరూపమే బైబిలుపై, యేసుక్రీస్తుపై అనేకులకు వచ్చే సందేహాలకు, ప్రశ్నలకు క్రైస్తవనాడు ద్వారా ఈ జవాబులు. ముస్లిం సహోదరులు వేసిన ప్రశ్నలకు ఇప్పటికే కొన్నింటికి జవాబులిచ్చాం. ప్రశ్నాజవాబులకు ఓ పేజి కేటాయించాలనే మీ కోరికను అమలుపర్చాలని నాకు ఎంతో ఆసక్తి ఉంది. అట్టి ఆసక్తి నాకెందుకో మీకు తెలిపేందుకే పై వివరణంతా. వీలును బట్టి ప్రశ్నలకు జవాబులు ఇస్తూనే ఉన్నాం. మరింత విస్తరించాలనే నాకూ ఉంది. అందుకు నాకున్న అవకాశాలు పరిస్థితులు అనుకూలించేట్లు మీరంతా మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. అదిచాలు! దేవున్ని ప్రేమించువారికే మేలుకలుగుటకై సమస్తము సమకూడి జరుగుతాయన్నది దేవునిమాట. నా జీవితాన నాకు ఆ మాటే భరోసానిచ్చింది..ఇస్తూనే ఉంది. దేవుడనగా 'వాక్యమంటోంది బైబిలు'. కాబట్టి వాక్యాన్ని దినదినం నేర్చుకొంటున్న వారు ఆశీర్వదింపబడకమానరు. అది దేవుని వాగ్దానం. ఆయన నమ్మదగినవారు. వాక్యాన్ని ఎరుగుటకు ఆసక్తిలేనివారు జీవచ్ఛవాలేనన్నది గుర్తెరగండి. 'లోకంలో' జీవిస్తూ 'దేవునిలో' శవాలుగా ఉంటే ఏం లాభం? ఆలోచించాలి. శవాలు దేవుని స్తుతించవు. ఎవరికీ సేవ చేయవు.. సమయం దాటితే ఉపయోగపడవు. రోజులు గడుస్తున్న కొలదీ కంపుగొడతాయి. 'క్రైస్తవనాడు' పాఠకులలో అనేకులు దేవుని వాక్యమందాసక్తి గలవారే! అందరూ ఆసక్తి కలిగుండాలనే ఆశిస్తున్నా. నన్ను నాకుటుంబాన్ని ప్రేమిస్తూ, ఓ పేజీ 'ప్రశ్నలు - జవాబులకై' కేటాయించాలని గత క్రైస్తవనాడులో కోరిన సహోదరులకు వందనాలు తెలుపుతున్నా. నా, నీ అను బేధాలు క్రీస్తులో లేవు. మనమంతా దేవుని కుటుంబంలోని వారమే. మనం దినదినం అభివృద్ధి పొందుటే దేవునిచిత్తం. అది నెరవేర్చుటకై మనం ఒకరి అవసరం మరొకరు తీర్చుకోవాలన్నది దేవుని మాట. సహకరించుకోవడమన్నది మనలో మనకే కాదు గాని మనకున్నంతలోనే 'అక్కరగలవారందరికీ' అన్నది గుర్తెరగాలి. తద్వారానే మనం క్రీస్తువారమని మనచే సహాయం పొందినవారే గాక, పొందనివారు కూడా గుర్తించగలరు. 'క్రైస్తవనాడు' పాఠకులందరూ అట్టివారే కావలెనని నేనెంతగానో కోరుతూ... దేవుని వాక్యపు లోతులు ప్రతి 'క్రైస్తవనాడు' పేపరు ద్వారా లేఖనానుకూలంగా తెలియజేస్తున్నాను. దేవుని పనిలో నా కుమారులు, కుమార్తె, అల్లుడు కూడా పాలిభాగస్తులవుట ప్రభువైన యేసు మా యెడల చూపిన 'భాగ్యం'. దేవుని వాక్యం ఎరుగుతుంటే అంతటా అందర్ని ప్రేమించుట, సహకరించుట దానంతటదే విస్తరిస్తుంది. 'డబ్బుండడం' గొప్పకాదుగాని దాన్ని అనేకులకు సహకరించేందుకు వాడాలంటే 'దమ్ముండాలి'. అట్టి దమ్ము బైబిల్లో క్రీస్తుకు, ఆయన శిష్యులకు ఉందని చూడగలం. క్రీస్తుని చెప్పేవారికంటే క్రీస్తుని గూర్చి చెబుతూ అనుసరించేవారే పరలోక పౌరసత్వం కలిగినవారు. ఈ లోకంలో వారు ఆశీర్వదింపబడినవారు. ఆ ఆశీర్వాదమే ఈ లోకంలోనూ 'కుటుంబ సాక్ష్యాన్ని' ఇస్తుంది. అట్టివారే సుఖశాంతులతో జీవిస్తూ తమకున్న దాంట్లో ఇతరులకిస్తూ సహకరిస్తుంటారు. క్రైస్తవులందరూ ఈ విధిని తప్పక పాటిస్తూ జీవించాల్సిందే. అట్టి నా నమ్మికను బలపరిచేందుకు అనేక దేవుని మాటలు బైబిల్లో ఉన్నాయి. అవసరాన్ని బట్టి మర్మగర్భ విషయాలను సునాయసంగా మీరు గ్రహించేట్లు రాబోవు 'క్రైస్తవనాడు'ల్లో చదవండి.. అనేకులకు తెలియజేయండి

*క్రీస్తునందు..మీ బ్రదర్ వై. కనకరాజు*

**లోకోక్తి : ఏ వ్యక్తికి సాయపడనివాడు ఏ వ్యక్తిని సాయం అర్థించే హక్కు కలిగియుండడు. సహాయ పడినవాడికే సాయం పొందే హక్కుంటుంది.**



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, Flat No. 208,Ramya Residency, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh.
Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Amaravathi Hotel Lane, Dabagardens, Visakhapatnam - 20